**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : డిసెంబర్ 5, 2016.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్ధం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : చింతూరు మండలంలో ఏజెన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ...**

**ఆర్యా!**

పోలవరం ముంపు మండలాల్లో ఏజెన్సీ ప్రజలు పోలవరం ప్రాజెక్టు శంకుస్థాపన చేసిన నాటి నుండి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ముంపు – పునరావాసం సమస్యలు ఒక వైపు ఆందోళన కల్గిస్తుంటటే మరోవైపు ఎలాగు మునిగిపోయే ప్రాంతం గనుక సాధారణ పౌర సదుపాయాలు, మౌలిక సదుపాయాలు కల్పించటంలేదు. విద్యా, వైద్యం సౌకర్యాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డాయి.

పోలవరం ముంపు గ్రామాలు మొదట 17 గ్రామాలుగా ప్రకటించారు. తర్వాత అదనంగా మరో 14 గ్రామాలను చేర్చారు. మొత్తం 31 గ్రామాలు. వీటితోపాటు అదనంగా మరొక 5 గ్రామాలు ముంపునకు గురవుతాయి. ఈ 19 గ్రామాలను ముంపు గ్రామాల జాబితాలో నోటిఫై చేయనందున వీరు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

మల్లంపేట గ్రామం నుంచి ఎడుగురాళ్లపల్లి వరకు పాడైన బిటి రోడ్డును మరమ్మతులు చేయలేదు దీంతో ఆ ప్రాంతానికి బస్ సౌకర్యం లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కన్నూలూరు నుంచి తులసిపాక వరకు కొత్తపల్లి నుంచి మోతుగూడెం వరకు, కల్లేరు నుంచి గూడూరు వరకు, సరివెల నుంచి పేగవరకు బిటి రోడ్డులు లేకపోవడంతో ప్రజలు, వాహనాలు రాకపోకలకు వీలు లేకుండా పోయింది. కన్నూలూరు, మిట్టవాడ వద్ద సోకిలేరువాగుపై, సూరంగొంది వద్ద వాగుపై మినీ బ్రిడ్జిలు నిర్మించకపోవడంతో అవతల ఉన్న గ్రామాల వారు హాస్పటల్‌కు రావాలన్నా, 108ని పిలిపించుకోవాలన్నా వీలుగాకుండా ఉంది.

మండలవ్యాప్తంగా 32 సాగునీటి లిఫ్టులు ఉన్నాయి. వీటిలో ప్రస్తుతం 3 మాత్రమే పనిచేస్తున్నాయి. 29 లిఫ్టులు మూలనపడి సాగునీరు అందక రైతుల వ్యవసాయం సాగడంలేదు. సోకిలేరు మీద కన్నూలూరు వద్ద చెక్‌డ్యాం నిర్మిస్తే 10 వేల ఎకరాల భూమికి సాగునీరు అందుతుంది. చంద్రవంక వాగుపై వంకగూడెం వద్ద చెడ్‌డ్యామ్ నిర్మిస్తే 5వేల ఎకరాల పంట భూములకు సాగునీరు అందుతుంది. సీలేరు నదిపై నేలకోట వద్ద ఆనకట్ట నిర్మిస్తే 25వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

తులసిపాక (గొడ్లగూడెం) పిహెచ్‌సి పరిధిలో మలేరియా విపరీతంగా ఉంటుంది. ఆ పిహెచ్‌సిని 24 గంటల పిహెచ్‌సిగా అప్‌గ్రేడ్ చేయలేదు. ఈ పిహెచ్‌సి పరిధిలో ఫోన్ సిగ్నల్స్ అందుబాటులో లేవు. దీంతో అత్యవసర కేసులు 108ను పిలిచే అవకాశం కూడా లేదు. పిహెచ్‌సిలో రన్నింగ్ వాటర్ సౌకర్యం లేక గర్భిణులు, బాలింతలు, ఇతర రోగులు తీవ్ర ఇక్కట్లకు గురౌతున్నారు. పిహెచ్‌సిలలో పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చింతూరు ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి అన్ని జబ్బులకు ప్రత్యేక విభాగాలకు చెందిన డాక్టర్లు నియమిస్తే ఈ ప్రాంత గిరిజనులకు వైద్యం అందుతుంది.

చింతూరులో ఉన్న 11 ఆశ్రమ పాఠశాలల్లో 5 ఆశ్రమ పాఠశాలలకు మినరల్ వార్ ట్యాంకులు పాడైపోయాయి. గత రెండేళ్ళగా మరమ్మత్తులు చేయడం లేదు. చింతూరులో ప్రభుత్వ డిగ్రీ కాలేజి లేక కొందరు మధ్యలోనే చదువులు ఆపేస్తున్నారు. చింతూరు పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో 80 గిరిజన కుటుంబాలు ఉన్నాయి. వీరు 50 నుంచి 60 సంవత్సరాల క్రితం వచ్చి స్థిరపడ్డారు. వారికి కుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దానితో ఆ ఊరిలో చదువుతున్న విద్యార్థులు చదువులను మధ్యలోనే ఆపివేస్తున్నారు.

మండల వ్యాప్తంగా పోడు భూమి 10 వేల ఎకరాలు ఉంది. 95 గ్రామాలకు సర్వేలు చేసిన పట్టాలు ఇవ్వడం లేదు. చింతూరు మండలంలో ఏళ్లతరబడి గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడుభూములను పోలవరం ముంపు గ్రామాల్లోని గిరిజనులకు ఇస్తామని అధికారులు చెబుతున్నారు. ఇది సరికొత్త వివాదాలకు దారితీస్తుంది.

**..... రెండవ పేజీ**

మండలంలో పెన్షన్ల కోసం 1,200 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో కేవలం 300 మందికి మాత్రమే పెన్షన్లు మంజూరు చేశారు. మిగిలిన వారందరికీ తక్షణం పెన్షన్లు మంజూరు చేయలేదు. చింతూరు కేంద్రంగా ప్రతివారమూ సదరన్ క్యాంపును నిర్వహించనందున దివ్యాంగులు సర్టిఫికెట్ల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుంది.

పోలవరం ముంపు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిపివేశారు. అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ళకు బిల్లులు బకాయిలున్నాయి. కొత్త వారికి ఇళ్ళు మంజూరు చేయటంలేదు. గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత వాటర్ ట్యాంకులు నిర్మించి పైపులైన్ల ద్వారా తాగునీరందిస్తామన్న వాగ్దానం అమలు కాలేదు. కొన్ని చోట్ల ట్యాంకులు ఉన్నప్పటికీ అవి పని చేయడంలేదు. పేగ పంచాయతీలో ఉపాధి హామీ పనిని నిలిపివేశారు. పేగ పంచాయతీ వినాయకపురం గ్రామానికి స్కూల్స్ బిల్డింగ్ లేదు. లక్కవరం, తూలుగొండ, గూడూరు, సరివెల గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్లు వేయనందున ప్రజలకు సెల్ సిగ్నెల్స్ అందటం లేదు.

కనుక ఈ క్రింది సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను.

**డిమాండ్స్ :**

**1.** పోలవరం ముంపు రీత్యా 19 గ్రామాలను ముంపు గ్రామాల జాబితాలో నోటిఫై చేయాలి.

**2.** మండలంలో పాడైపోయిన రోడ్లన్నిటిని వెంటనే బాగుచేయించాలి.

**3.** మండలంలో పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకొన్న 900 మందికి వెంంటనే పెన్షన్లు మంజూరు చేశారు. చింతూరు కేంద్రంగా ప్రతివారమూ సదరన్ క్యాంపులను నిర్వహించాలి.

**4.** ఇందిరమ్మ హౌసింగ్ కాలనీలకు బకాయిలు అన్ని గ్రామాలకు వెంటనే చెల్లించాలి. కొత్త వారికి ఇళ్ళు మంజూరు చేయాలి.

**5.** అన్ని గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత వాటర్ పైపులైన్ల ద్వారా తాగునీరందించాలి. పాడైన ట్యాంకులకు రిపేర్లు చేయాలి.

**6.** పేగ పంచాయతీలో ఉపాధి హామీ పనిని వెంటనే ప్రారంభించాలి. అందరికి కరెంట్ సౌకర్యం కల్పించాలి. పేగ పంచాయతీ వినాయకపురం గ్రామానికి స్కూల్స్ బిల్డింగ్ నిర్మించాలి.

**7.** మండలలో పాడైపోయిన 29 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు వెంటనే మరమ్మత్తులు చేయాలి.

**8.** సాగునీరందించడానికి అవసరమైన సోకిలేరు మీద కన్సూలూరు వద్ద చెక్డ్యాం, చంద్రవంక వాగుపై వంకగూడెం వద్ద చెడ్డ్యామ్, సీలేరు నదిపై నేలకోట వద్ద ఆనకట్ట నిర్మాణం వెంటనే చేపట్టాలి.

**9.** తులసిపాక ప్రాధమిక ఆరోగ్యకేంద్రంను 24 గంటల పిహెచ్సిగా అప్గ్రేడ్ చేసి, రన్నింగ్ వాటర్ సౌకర్యం కల్పించాలి. పిహెచ్సిలలో ఖాళీగా ఉన్న సిబ్బందిని తక్షణమే నియమించాలి.చింతూరు ఏరియా ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసి డాక్టరు నియమించాలి.

**10.** చింతూరులో మండలంలో 5 ఆశ్రమ పాఠశాలల్లో పాడైన మినరల్ వార్ ట్యాంకులకు వెంటనే మరమ్మతులు చేయించాలి.

**11.** మండల వ్యాప్తంగా సాగు భూమి 10 వేల ఎకరాలు ఉంది. 95 గ్రామాలకు సర్వేలు చేసినా పట్టాలు ఇవ్వడం లేదు. వెంటనే పట్టాలు ఇవ్వాలి.

**12.** లక్కవరం, తూలుగొండ, గూడూరు, సరివెల గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్లు వేసి ప్రజలకు సిగ్నల్స్ అందించాలి.

**13.** చింతూరు పంచాయతీ అల్లిగూడెం గ్రామంలో 50 నుంచి 60 సంవత్సరాల క్రితం వచ్చి స్థిరడినవారికి కుల సర్టిఫికెట్లు ఇవ్వాలి.

***అభివందనములతో...***

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి